# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 106 ప్రకాశం, శుక్రవారం 16- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి** మాల్యాద్రి,మండలంలోని ఆయా గ్రామాలలో సంక్రాంతి పండగ వేడుకలను గురువారం ఘనంగాజరుపుకున్నారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వగ్రామం బడేవారిపాలెం గ్రామంలో సంక్రాంతి సంబరాలనునిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆయన స్వయంగా పరిశీలించి మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామస్తులతో సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో బడేవారిపాలెం గ్రామ తెలుగు యువత, పెద్దలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వెల్లివిరిసిన సంక్రాంతిసంబరాలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** మండలం లోని గ్రామాలలో సంక్రాంతి పండుగ జరుపుకున్నారు.ఓగూరు గ్రామంలో సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి. ప్రకాశం జిల్లా మాజీ డైరీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామంలో సంక్రాంతి సంక్రాంతి సంబరాలను ఆనందోత్సహాలుగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, పిల్లలు ఆటల పోటీలు,పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలనునిర్వహించారు. అనంతరం బహుమతులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి చల్లా శ్రీనివాసరావుతో పాటు తెలుగుదేశం నాయకులు అల్లం వెంకటేశ్వర్లు, అల్లం రాదయ్య తదితరులు పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....** గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ్రాూజ సభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి , ని మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన మైనారిటీ యువ నాయకులు షేక్. ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు...


## టిడిపి నాయకుడు లక్కిరెడ్డి సుబ్బారెడ్డి పరామర్శ ఎమ్మెల్యేఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు రూరల్ ,**మండలం లోని జి మేకపాడు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు లక్కిరెడ్డి సుబ్బారెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి పట్టణం శ్రీలోని ముప్పా రోశయ్య హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నారు. ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు హాస్పిటల్ కి వెళ్లి సుబ్బారెడ్డి ను ని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ పేరయ్య తో మాట్లాడి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు గొంది నర్సింగరావు పాల్గొన్నారు.

## తాత ఆశయాన్ని నిలబెట్టిన మనవడు దేవ సాయి హర్ష

### పరీక్ష ఫలితాలలో సత్తా చాటిన పగడాల దేవ సాయి హర్ష



**పామూరు/కంభం, జనవరి 15, క్రైం కౌంటర్** కంభం మండలం తురిమెళ్ళ గ్రామానికి చెందిన పగడాల దేవ సాయి హర్ష నిన్నటి ఐ బి పి ఎస్ పి ఓ ఫలితాల్లో సత్తా చాటాడు.. ఐ బి పి ఎస్ పి ఓ ఫలితాల్లో టాపర్ లలో ఒకడు గా నిలచి కెనరా బ్యాంక్ లో పీఓ ఉద్యోగం సంపాదించాడు.. సాయి హర్ష తల్లి దండ్రులు పగడాల రమేష్ నాయుడు , రమాదేవి తర్లుపాడు మండలం లో ప్రభుత్వ ఉపాధ్యాయులు గా పని చేయుచున్నారు. తల్లి దండ్రులు , బంధు మిత్రులు ఈ సందర్భంగా హర్ష ను అభినందించారు..ఈ సందర్భంగా హర్ష మాట్లాడుతూ వారి తాత మిలిటరీ లో పని చేసి రిటైర్ అయిన పాపిశెట్టి నారాయణ తనకి స్ఫూర్తి అని క్రమశిక్షణ అనేది ఆయనను చూసి నేర్చుకున్నాను అని తెలియజేశారు.

## శ్రీశ్రీశ్రీ విజయదుర్గా ఆస్థాన పీఠం మహా మృత్యుంజయ యాగం బ్రోచర్ విడుదల ఎం ఎల్ ఏ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**మండలం లోనిరాజువారి చింతలపాలెం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ విజయదుర్గా ఆస్థాన పీఠం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా మృత్యుంజయ యాగం బ్రోచర్‌ను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆవిష్కరించారు.శ్రీశ్రీశ్రీ విజయదుర్గా ఆస్థాన పీఠం పీఠాధిపతులు శ్రీ పత్రి వీర బ్రహ్మయ్య స్వామి వారి ఆధ్వర్యంలో,2026 ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం ఉదయం 7. 30 గంటల నుంచి మాఘ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని,ప్రముఖ వేదపండితులచే మహా మృత్యుంజయ యాగం ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ పవిత్ర యాగానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ, ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా యాగానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మహా మృత్యుంజయ యాగం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలలో శాంతి,ఆరోగ్యం,సుఖసంతోషాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, అలాగే గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పడంలో ఇలాంటి యాగాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. విజయదుర్గా అమ్మవారి కృపతో యాగం విజయవంతంగా సాగాలని,



కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకావాలని ఆకాంక్షించారు.మహా మృత్యుంజయ యాగం సందర్భంగా ప్రత్యేక పూజలు,హెూమాలు,వేదపారాయణలు నిర్వహించనున్నట్లు శ్రీశ్రీశ్రీ విజయదుర్గా ఆస్థాన పీఠం పీఠాధిపతులు శ్రీ పత్రి వీర బ్రహ్మయ్య స్వామి తెలిపారు.

## అంటువ్యాధుల గుర్తింపులో ప్రజల భాగస్వామ్యం



అమరావతి, జనవరి 14 : అంటువ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి, తక్షణ చర్యలు తీసుకోవడంలో ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్ బుధవారం తెలిపారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న వ్యాధి నిఘా కార్యక్రమం (డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్) కింద రూపొందించిన సమగ్ర ఆరోగ్య సమాచార వేదిక (ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫామ్-ఐహెచ్ఐపీ) వెబ్ లింక్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు. పరిసరాల అపరిశుభ్రత, మురుగు నీటి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, తాగునీరు కలుషితం కావడం వల్ల కొన్ని ప్రాంతాల్లో ప్రజలు మూకుమ్మడిగా వాంతులు, విరోచనాలు వంటి వ్యాధుల బరినపడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఈ తరహా ఘటనలు క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా సకాలంలో పైస్థాయి అధికారులకు చేరడంలో జాప్యం జరుగుతుంది. దీన్ని అధిగమించే చర్యల్లో భాగంగా వ్యాధుల నియంత్రణలో ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని నిర్ణయించినట్లు వీరపాండియన్ వెల్లడించారు. ఇందుకోసం “ఎంవోహెచ్ఎ జీవోవీ.ఐన్” అనే వెబ్‌లింక్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని, ప్రజలు ఈ వెబ్‌లింక్‌లో నమోదుచేసిన సమాచారం క్షణాల్లోనే ఏఎన్ఎం, పీహెచ్‌సీ వైద్యాధికారి, జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులకు చేరుతుందని చెప్పారు.

## ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల నిర్మాణానికి భూమి పూజ



**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** మండలం లోని సర్వాయపాలెం గ్రామంలో నూతనంగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల నిర్మాణానికి బుధవారం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు గురువారం కార్యక్రమం జరిగింది. ఆయుష్ శాఖ డైరెక్టర్ ఎం. దినేష్ కుమార్, ఏపీఎంఎస్ఐసిడినెల్లూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నిర్మల కుమార్ వారి సూచనలతో, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కె. రాజానరసింహం ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి ఆయుర్వేద వైద్య సేవలు మరింత అందుబాటులోకి రావడంతో పాటు, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ఈ వైద్యశాల ఉపయోగపడుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తుళ్లూరు వెంకట వెంకట రమణయ్య ఉప్పాల వెంకయ్య , ఉప్పాల వెంకట్రావు గుడిపల్లి నారయ్య కేతిరెడ్డి విష్ణుతేజ సందు వెంకయ్య నర్మల మాధవరావు ఇసారపు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన.. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



**పామూరు, జనవరి 15, క్రైం కౌంటర్** ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు,నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహరెడ్డి గారి చేతులమీదుగా బాధితులు బ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇని మెర్ల గ్రామ టిడిపి అధ్యక్షుడు నలబోతుల వెంకటేశ్వర్లు,తుమ్మ అంజనేయరెడ్డి,పామూరు పట్టణ278 బూత్ ఇంఛార్జీ నీరుకట్టు రసూల్, సిద్ధమూర్తి మల్లికార్జునరెడ్డి,ఉప్పాల రామ్మూర్తి,మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ బస్సుల్లో ఉల్లంఘనలపై స్పెషల్ డ్రైవ్

విజయవాడ (బస్‌స్టేషన్), జనవరి 15: సంక్రాంతి సందర్భంగా ప్రైవేట్ బస్సులపై ప్రజా రవాణా సంస్థ ప్రత్యేక దృష్టి పెట్టింది. ట్యాక్స్‌లు ఉల్లంఘన, అనుమతులు లేకపోవటంతో పాటు అధిక చార్జీలు వసూలు చేసిన కాంట్రాక్టు క్యారేజీ బస్సుల యజమానుల నుంచి రాబట్టిన కాంపౌండ్ ఫీజు వివరాలను బుధవారం ఆర్టీసీ ఉన్నతాధికారులు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈనెల 9 నుంచి 14వ తేదీ (బుధవారం) వరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఆ బస్సుల ఉల్లంఘనలకు సంబంధించి 850 కేసులు నమోదు చేసి రూ. 41,77,280 జరిమానా వసూలు చేశారు. అధిక చార్జీల విషయంలో 265 కేసులు నమోదు చేసి రూ. 26,25,250 ఫైన్ వేశారు. ఈ కేసులు అత్యధికంగా పశ్చిమ గోదావరి జిలా (59) నమోదయ్యాయి. పన్నులు, అనుమతులకు సంబంధించి 41 కేసులు పెట్టారు. చేశారు. కాం పౌండు ఫీజు కింద రూ. 3,79,300 వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు.



# ఆకుపాటి నివాసం వద్ద ఘనంగా సంక్రాంతి సంబరాలు

### విజేతలకు ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ బహుమతుల ప్రదానం





**పామూరు, జనవరి 15, క్రైం కౌంటర్** పామూరు పట్టణంలోని ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంగం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ నివాసం వద్ద సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆకుపాటి నివాసం వద్ద నిర్వహించిన సంస్కృత కార్యక్రమాల్లో మహిళలు, యువత, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వివిధ రకాల సాంస్కృతిక పోటీలు, వినోద కార్యక్రమాలు ఉత్సాహభరితంగా సాగగా, పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేసే గొప్ప పండుగ అని అన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామీణ ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని, ప్రజల మధ్య అనుబంధాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని విజేతలను అభినందించారు. సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

## నంది విగ్రహం ధ్వంసం...



**మార్కాపురం జిల్లా తర్లుపాడు** మండలంలోని జగన్నాధపురం గ్రామంలో పురాతన వీరభద్ర దేవాలయం ఆవరణలో ఉన్న నంది విగ్రహం ధ్వంసమైన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది..గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో ధ్వంసం చేసి ఉంటారని గ్రామస్తులు నిర్ధారణకు వచ్చారు...గుప్త నిధుల కోసం విగ్రహాలను పగలగొట్టినట్లు భావిస్తున్నారు. శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించుకునేందుకు గ్రామస్తులు ఏర్పాట్లు చేసుకుంటున్న సమయంలో విగ్రహం ధ్వంసం కావడంతో జగన్నాధపురం తో పాటు చుట్టుపక్కల గ్రామాలైన మంగళ కుంట,ఓబాయిపల్లి, కలుజువలపాడు లో ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారులు,పోలీసులు జోక్యం చేసుకొను నిందితులను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుచున్నారు కోరుతున్నారు

## పోలవరం పనులకు ఫైనల్ టచ్!



**క్రైం కౌంటర్ న్యూస్ :** అమరావతి, జనవరి 14: పోలవరం ప్రాజెక్టు ప్రధాన పనులకు 'ఫైనల్ టచ్' ఇచ్చేందుకు విదేశీ నిపుణులు ఈ నెల 19న రానున్నారు. డేవిడ్ బి.పాల్, గియాస్ ఫ్రాంకో డి.సిస్కో (అమెరికా), రిచర్డ్ డొనెల్లీ, సీస్ హిన్స్‌బెర్జర్ (కెనడా) మూడ్రోజులు ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించి.. క్షేత్ర స్థాయిలో పనుల పురోగతిని, నాణ్యతను స్వయంగా పరిశీలిస్తారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) సమక్షంలో వారు 21వ తేదీ దాకా.. మూడ్రోజులపాటు అత్యంత కీలకమైన డయాఫ్రం వాల్, ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యాం నిర్మాణ పనులను సమీక్షిస్తారు. తర్వాత ఢిల్లీ వెళ్లి.. భవిష్యత్‌లో చేపట్టాల్సిన పనులపై సూచనలతో కూడిన నివేదికను కేంద్ర జలసంఘానికి సమర్పిస్తారు. పోలవరం ప్రాజెక్టు పనులు దాదాపు 87,8 శాతం మేర పూర్తయ్యాయి. మరో 12.2 శాతమే మిగిలి ఉన్నాయి ఈ నిపుణుల బృందం ఇప్పటికే నాలుగు దఫాలు ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించింది. దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌కు సమాంతరంగా కొత్త వాల్‌ను నిర్మించాలని వీరు 2023లోనే సూచించినా.. నాటి జగన్ ప్రభుత్వం వినిపించుకోలేదు. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాక.. నిపుణుల సూచనల మేరకు గత ఏడాది జనవరి 18వ తేదీన 1,350 మీటర్ల పొడవైన డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను జల వనరుల శాఖ చేపట్టింది ఇందులో 1071 మీటర్ల వరకు పనులు పూర్తయ్యాయి. మరో 279 మీటర్ల పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి.

ఇవి కూడా వచ్చే నెల 15వ తేదీ నాటికి పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా 359 ప్యానెల్స్‌కు గాను 277 పూర్తయ్యాయి. మరో 82 ప్యానెల్స్ పనులు మిగిలి ఉన్నాయి. 53.32 మీటర్ల ఎత్తులో ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులు ఇప్పటికే నడుస్తున్నాయి. వీటిని వచ్చే ఏడాది మార్చినాటికి పూర్తి చేస్తామని నిర్మాణ సంస్థ ధీమాగా చెబుతోంది. ఈ పనులన్నింటినీ విదేశీ నిపుణులు క్షుణ్ణంగా పరిశీలించి జల సంఘానికి నివేదిక ఇవ్వనున్నారు.

# చట్టనిబంధనలు పాటించకుండా ఎఫ్ఐఆర్

అమరావతి, జనవరి 15: ఇసుక దొంగతనం ఆరోపణలతో నమోదు చేసిన కేసులో పోలీసులు చట్టనిబంధనలు అనుసరించకపోవడాన్ని హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. రూ. 5వేల విలువ కలిగిన ఆస్తి చోరీ కేసులో మేజిస్ట్రేట్ అనుమతి తీసుకోకుండా పోలీసులు నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం న్యాయ విచారణ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని పేర్కొంది. భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్) సెక్షన్ 303(2) ప్రకారం దొంగలించిన ఆస్తి విలువ రూ. 5వేలకు లోబడి, మొదటిసారి నేరానికి పాల్పడి ఉంటే.. అది నాన్-కాగ్నిజబుల్ నేరం కిందికి వస్తుందని గుర్తుచేసింది. తహశీల్దార్ నివేదిక ప్రకారం ప్రస్తుత కేసులో పోలీసులు స్వాధీనం చేసుకున్న ఇసుక విలువ రూ. 1,500 మాత్రమేనని పేర్కొంది. ఖనిజ చట్ట నిబంధనల ప్రకారం అధీకృత అధికారి రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తేనే కోర్టు విచారణ చేపట్టాల్సి ఉంటుందని తెలిపింది. ప్రస్తుత కేసులో మేజిస్ట్రేట్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు అనంతరం చార్జిషీట్ దాఖలు వరకూ యాంత్రికంగా వ్యవహరించారని పేర్కొంది. ఈ నేపథ్యంలో రసిదుల్లాపై కర్నూలు మేజిస్ట్రేట్ కోర్టు వద్ద విచారణ పెండింగ్‌లో ఉన్న కేసును రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే పిటిషనర్ పై చట్టప్రకారం అధికారులు చర్యలు తీసుకోవచ్చని, ప్రస్తుత ఉత్తర్వులు అందుకు అడ్డంకి కాబోవని స్పష్టం చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఇసుక దొంగతనం ఆరోపణలతో




కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు చెందిన పి. రసిదుల్లాపై సి. బెళగల్ పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్ 303(2), ఖనిజ చట్టం, ఇతర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు పూర్తిచేసి సంబంధిత కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి కర్నూలు ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వద్ద జరుగుతున్న ప్రొసీడింగ్స్‌ను కొట్టివేయాలని కోరుతూ రసిదుల్లా హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ ఇటీవల విచారణకు రాగా పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి.. కేసును కొట్టివేస్తున్నట్లు ప్రకటించారు.

